


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 13 | జూలై | 2025 | పేజీలు : 15


# నిరీక్షణ..!




### నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ఆదేశించిన ఏఐసిసి చీఫ్ ఖర్గే, కేసీ వేణుగోపాల్

### రాష్ట్ర స్థాయి కార్పేరేషన్ పదవుల పైన ఉమ్మడి జిల్లా నేతల కన్ను

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 12, మేజర్ న్యూస్...**

అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకం ముందుకు సాగడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఊరించి ఊసురుమనిపిస్తున్నారని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పోస్టుల పై కార్యకర్తల నుంచి నేతల వరకు పలువురు ఆశలు పెట్టుకున్నారు. ఏడాదిన్నరలో కొన్ని పోస్టులు భర్తీ చేసిన ప్రాధాన్యత ఉన్న చాలా పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. రేపు, మాపు అంటూ రోజులు వెల్లదీస్తున్నారని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. కింది స్థాయి నుం చి జాతీయ స్థాయి వరకు వివిధ పదవులు వాటి ఆమోదానికి ఇతర అంశాలు ముడిపడి ఉండటంతో పదవుల పంపకం ప్రక్రియ ముందుకు సాగడం లేదని సమాచారం. హైదరాబాద్ లో జరిగిన పిసిసి విస్తృత

మిగతా 2లో..















# ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జులై 12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామి వారి వార కల్యాణం, హోమము వేదమంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. శ్రవణా నక్షత్రము మాస, వార కళ్యాణము శనివారం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తజనులు తండోపతండాలుగా వచ్చి స్వామిని దర్శించుకోగా భక్తులతో దేవాలయమంతా కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు ఈవో బి. లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు అన్నప్రసాద దాతలు బోడ మహేశ్- వినీష దంపతులు, ముసిని నరేందర్ - లావణ్య లత దపతులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరీక్షణ...!

మొదటి పేజీ తరువాయి..

స్థాయి సమావేశంలో ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కేసీ వేణుగోపాల్ నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. దానికి అనుగుణంగా పద వుల పంపకం పై కస రత్తు చేసి తమకు జాబితా ఇస్తే వెంటనే ఆమోదిస్తామని ప్రకటించారు. వీరి భర్తీ ప్రక్రియ ఇన్ చార్జ్ మంత్రులకు అప్పగించారు. ఉమ్మడి జిల్లా లకు బాధ్యులుగా ఉన్న ఇన్ చార్జ్ మంత్రి జాబితాను సిద్ధం చేసి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో నామినేటెడ్ పదవుల భర్తీ సందడి మొదలు కానుందని నేతలు భావిస్తు పదవుల కోసం ఆశగా ఎదురు చూస్తు న్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### నేతల మధ్య సమన్వయ లోపం ....

నేతల మధ్య సమస్యయలోపం వల్ల పదవుల భర్తి ముందుకు సాగడం లేదని పార్టి నేతలే పేర్కొంటున్నారు. ఏఐసిసి చీఫ్ కార్గే, కేసి వేణుగోపాల్ ఆదేశాల మేరకు నామినేటెడ్ పోస్టుల భర్తి జరిగే ఛాన్స్ ఉంటుందని పార్టీ నేతలు అభిప్రాయ పడుతున్నారు. మొదట కొన్ని పోస్టు లు భర్తి చేశారు. కానీ పెద్ద ఎత్తున భర్తి జరగలేదు. డైరెక్టర్ పోస్టులు, చైర్మన్ పోస్టు లు భర్తి చేయాల్సి ఉంది. పోస్టుల భర్తి పూర్తయితే ఇన్నాళ్లూ తాము పడిన కష్టానికి గుర్తిం పు లభించినట్లు అవుతుందని కేడర్ భావిస్తుంది. కానీ ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. కేడర్ , పార్టీ నేతల మధ్య సమన్వ యం కుదరక పోవడం సామాజిక జిల్లా సమీ కరణాలు సెట్ కాకపోవడం , ఎవరికి వారే తాము చెప్పిన వారికే పదవులు దక్కాలి, మేం చెబితే ఇవ్వారా అనే ధోరణిలో పట్టుబట్టడం వలన సమీకరణాలు సెట్ కాక పదవుల భర్తి లో ఆలస్యం అవుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందని సమాచారం. ముఖ్య నేతలకు ఎమ్మెల్యే, ఎంపి, మంత్రి పదువులు దక్కాయి. కానీ తమ వరకు వచ్చే సరికి జాప్యం చేస్తున్నారని కుంటి సాకులు చెబుతున్నారని కేడర్ పేర్కొంటున్నారు. పదవుల జాప్యం వల్ల ఎవరికి ఉపయోగం ఉండదని ఆశావహులు చెబుతున్నారు. నేతలను కూర్చొబట్టి సర్ది చెప్పి అడ్డంకిగా ఉన్న ఆంశాలను పరిష్కరించి పదవుల భర్తి జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# గంజాయి మత్తులో తూగుతున్న యువత



తరిగొప్పుల జులై 12 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గంజాయి సేవించే వారి సంఖ్య రోజుకు పెరుగుతూ చాప కింద నీరులా వ్యా పిస్తుంది దీంతో చాలామంది యువత మత్తులో చిత్తవుతూ తమ విలువైన భవిష్యత్తును మత్తులోనే తుడుతున్నారు దీంతో వారి భవిష్యత్తు ఏమైపోతుందోనని వారి తల్లిదం డ్రులు ఆందోళన చెందుతున్నారు తరిగొప్పుల మండల కేంద్రానికి గంజాయి సరఫరా గుట్టు చప్పుడు కాకుండా వివిధ మార్గాల ద్వారా మండల కేంద్రంలో తీసుకువచ్చి గంజాయి సరఫరా చేస్తున్నట్లు సమాచారం, కొన్ని గ్రామా లలో బహిరంగంగా యువత గంజాయిని సేవిస్తున్నట్టు పక్క సమాచారం వివిధ మార్గాల ద్వారా సరఫరా మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఎలా సరఫరా అవుతుంది? ఎవరు చేస్తున్నారు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని యువత బంధువులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు పేరుకు మాత్రమే పాన్ షాపులు నడిచేదంతా చీకటి దందా పేరుకు మాత్రమే పాన్ షాపులు నడిచేది మాత్రం సిగరెట్ గుట్కా పాన్ మసాలా తో పాటు వీటిని వివిధ రూపాలలో వినియోగదారులకు విక్రయిస్తు న్నారని సమాచారంమత్తుకు బానిసైన యువత సిగరెట్లు తీసుకువచ్చి దానిలో ఉన్న పొగాకు పొడిని తీసివేసి దాని లో గంజాయి ని నింపి సేవిస్తున్నారని సమాచారం ఎవరికి అనుమానం రాకుండా వీరంతా సమూహంగా ఉంటే అను మానాలు వ్యక్తమవుతాయన సమాచారంతో చరవాణిలో ఒక గ్రూపుగా ఏర్పడి నిర్మానుష ప్రాంతాలు చెట్ల పొదలలో గంజాయితోపాటు మద్యం బాటిళ్లు సేవిస్తూ రోడ్లపైనే మద్యం బాటిళ్లు ధ్వంసం చేసిన సంఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి గతంలో మండల కేంద్రంలోని షాపులో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేశారు అయినా కూడా మండల కేంద్రానికి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి ఎవరు? ఎవరి ద్వారా ఇక్కడికి ఎలా వస్తుంది అనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయనీ మండలంలోని వ్యక్తులు ఆందోళన చెందుతున్నా రు ముఖ్యంగా సేవిస్తున్న వారిలో యువత మైనర్లే ఉండడం ఆశ్చర్యను గురిచేస్తుంది. పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్


హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 12, ,మేజర్ న్యూస్ సూర్య: వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవి చూస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరపున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించ




బడుతున్నాయని కమిషనర్ తెలిపారు. జూలై 05వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 490 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఇందులో 22 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 4 లక్షల 46వేల 8 మందల రూపాయల జరిమానా చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 182 కేసులు నమోదు కాగా, 8మందికి జైలు శిక్ష పడగా 2,05,100 రూపాయల 2 లక్షల 5 వేల 1 వంద జరిమానాను కోర్టు చెల్లించినట్లు తెలిపారు. ఇదే రీతిలో వరంగల్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 126 కేసుల్లో, 9మందికి జైలు శిక్ష పడగా, 1,55,000 రూపాయల జరిమానా, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 125 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 1,16,700 రూపాయల జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడప వద్దన్నారు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు, వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవని ముఖ్య మంత్రి సహాయ నిధి

**మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్)జులై 12,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం నష్కల్ గ్రామానికి చెందిన పాశం అభిలాష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృషికి రావడంతో వెంటనే స్పందించిన ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 65రూపాయల ఎల్ వోసి ని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని పేర్కొన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక సంజీవనీలాంటిదని దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు కాపాడబడుతున్నాయన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



స్టేషన్ ఘనపూర్, జులై 12,మేజర్ న్యూస్(సూర్య):బీసీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్న సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు మందపురం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, ఆర్టీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొలిపాక సతీష్, అంబటి కిషన్ రాజు,పల్లె రవిందర్ గౌడ్,మందపురం అనిల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఆర్డినెన్స్ మార్గం లో పంచాయతీ చట్టం 2018కు సవరణలు చేసి ఈ రిజర్వేషన్లు కల్పించడం వల్ల బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కులగణన చేస్తామమని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణలో సామజిక న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొఒక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య, మాజీ మండల అధ్యక్షులు కత్తుల కట్టయ్య,పీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్ గౌడ్, గట్టు కోటేశ్వర్లు, దుబాయ్ఎల్లయ్య,గట్టు రమేష్, జీడీ రమేష్,గట్టుమనోహర్,కత్తుల మల్లయ్య,ప్రశాంత్,శివ,గట్టు చేరాలు, కృష్ణ మూర్తి,రంజిత్ రెడ్డి, కత్తులు రంజిత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పని చేసి ఓట్లు అడుగుతాం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు**

**రాష్ట్ర శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ కృషి**

**బీ.ఆర్.ఎస్ రాబందుల కుటుంబం**

**గత బీఆర్ఎస్,బీజేపీ మోసాలపై సోషల్ మీడియాలో తెల్పండి**

**బీజేపీ మన సొమ్ము దోచుకుని ఆంధ్రకు నిధులు ఇస్తుంది**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



గీసుగొండ జులై 12 మేజర్ న్యూస్ (సూర్య): పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కోనాయమాకుల రైతు వేదికలో 15,16 వ డివిజన్,గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వ పాలన,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆలోచించాలని,పనిచేసే ప్రభుత్వం,పని చేసే నాయకత్వాన్ని



గుర్తించినప్పుడే సరైన ప్రభుత్వం సరైన నాయకున్ని ఎన్నుకుంటారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,మనకు రావాల్సిన నిధులు,హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సీఎం మాటాడుతున్నారని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 మార్చి నుండి రైతులకు వందశాతం ఉచితంగా ఎరువులు అందిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు.డబుల్ బెడ్ రూమ్,దళితులకు మూడు ఎకరాలు,ఇంటికో ఉద్యోగం అంటూ బోగస్ మాటలు,బ్రోకర్ మాటలు చెప్పి 2018లో అధికారంలోకి వచ్చిందని,బీఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అధికారం అడ్డుపెట్టుకొని కాంట్రాక్ట్ కోసం ఇళ్లను కూల్చారని,కాంగ్రెస్ పార్టీ వాళ్ళని సీఎం ఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి ఇవ్వకుండా చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని..రేషన్ ద్వారా సన్న బియ్యం,ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత విద్యుత్,అమ్మ ఒడి,రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ రూ.8లక్షల కోట్ల అప్పు చేశాడని వాటికి నెలకు రూ.65వేల కోట్ల అప్పు కడుతున్నామని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని,పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరారు.లేకుంటే బీఆర్ఎస్ వాళ్లు రెచ్చిపోతారన్నారు.కార్యక్రమంలో గీసుగొండ తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్,ఇంచార్జ్ ఎంపీడీవో పాక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమురా రెడ్డి,16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్,వజ్ర రాజు,గోదాసి చిన్న,ల్యాదల్ల సంపత్,నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.




## లేదేళ్ల పరిసరప్రాంతాల్లో గంజాయి పట్టివేత

దామెర:సూర్య(మేజర్ న్యూస్): శనివారం మధ్యాహ్నం మండలంలోని లేదేళ్ల గ్రామ శివారులో ఎస్ ఐ కొంక అశోక్ తన సిబ్బందితో కలిసి దామెర గ్రామంలో పెట్రోలింగ్ చేసి లేదళ్ళ గ్రామ శివారులోని సిరి క్రషర్ దారి వద్దకు వెళ్లగా ఒక వ్యక్తి సంచిని పట్టుకుని అనుమానాస్పదంగా పోలీస్ వాహనం చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా వరంగల్ ఆటోనగర్ ప్రక్కన ఉన్న సుజిత్ నగర్ కు చెందిన వంగ భరత్ సాయి, అతని స్నేహితుడైన మేడ్చల్ కు చెందిన సంతోష్ తో కలిసి అక్రమంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో చత్తీస్ ఘడ్ కు చెందిన సంతోష్ దగ్గరి నుండి గంజాయిని తీసుకొని వచ్చి బస్టాండ్ ఏరియాలో అమ్ముకోగా మిగిలిన 550 గ్రాముల గంజాయిని పట్టుకొని ఈరోజు లేదేళ్ల వైపు వున్న క్రషర్ వైపు రాగా పట్టుకున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. గంజాయి విలువ సుమారు ఇరవై ఏడు వేల ఐదు వందల రూపాయలని తెలిపారు.



## ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్



ఏటూరునాగారం. జులై 12. మేజర్ న్యూస్ సూర్య: చిన్నబోయినపల్లి నుండి ఏటూర్ నాగారంలోని యువతకు అమ్మేందుకు గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం రాగా ఏటూర్ నాగారం ఎస్ఐ ఎన్. రాజ్ కుమార్ తన సిబ్బందితో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల వద్ద మాటు వేసి ఉండగా ఛిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె నిఖత్ అనే మహిళా హన్మకొండ బస్టాండ్ లో వాహదుల్ల అనే వ్యక్తి దగ్గర కొని ఛిన్నబోయినపల్లి కి బస్సు లో వచ్చి,అక్కడి నుండి స్కూటీ పై ఏటూరునాగారం వై జంక్షన్ వైపు వస్తుండగా పోలీసులకు పట్టుబడింది. అట్టి మహిళ వద్ద నుండి పోలీసువారు 230గ్రాముల ఎండు గంజాయి, యమహా స్కూటీ, మరియు సెల్ ఫోన్ స్వాదీనం చేసుకొని సదరు మహిళను ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ రిమాండ్ నిమిత్తం కోర్టు లో కు తరలించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఇటువంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని శివమ్ ఉపాధ్యాయ ఏ ఎస్ పి ఏటూర్ నాగారం తెలిపినారు. గంజాయి ని అమ్ముతున్న మహిళా ను చాకచక్యంగా పట్టుకున్న ఏటూరునాగారం ఎస్సై రాజకుమార్ ను ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ అభినందిచారు.

# బాలికల ఆశా దీపం బాలసదనం

**కలెక్టర్ ప్రత్యేక చొరవతో**

**రూపురేఖలు మారిన బాలసదనం**

**అందమైన పెయింటింగులు, నాణ్యమైన టైల్స్ తో**

**బాలసదనం అభివృద్ధి పనులు పూర్తి**

**మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**









జనగామ సూర్య ప్రతినిధి, జూలై12, మేజర్ న్యూస్ సూర్య: బాలికల సంరక్షణకు, వారి ఆనందం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . మహిళ, శిశు, సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ నిర్వహిస్తున్న బాల సదనంలో 30 సీట్లు ఖాళీగా ఉండగా 25 మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు.వారందరూ ఒక ఆశ్రమం లో ఉంటున్నట్టు గా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్ అయ్యేలా చేయడానికి కృషి చేసినట్లు తెలిపారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు,బాలికల రక్షణ కోసం బాలసదనం లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గోడల మీద ఆకర్షనియమైన పెయింటింగ్ పనులు, మెరుగైన ఫ్లోరింగ్, ఇతర అత్యవసర వసతులతో బాలసదనం నవశోభను సంతరించు కుందన్నారు. జిల్లాకు చెందిన అర్హులైన బాలికలు అనగా తల్లిదండ్రులు లేనివారు, నిరాదరణకు గురైన బాలికలు ఇందులో వసతి పొందవచ్చునని తెలిపారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు5వ తరగతి పూర్తి చేసిన వెంటనే, బాలికలను 6వ తరగతికి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల బడులలో చేర్పించి, వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది బాలికల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు.

### ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు

ఇటీవల ఆరు లక్షల 50 వేలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ బాలికల బాలసదనం (చిల్డ్రన్ హోమ్), ఇప్పుడు బాలికలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన గృహంగా రూపుదిద్దుకుంది. ఇటీవల పూర్తిచేసిన అభివృద్ధి పనుల వల్ల బాలసదనంలోని నివాస వాతావరణం గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. రంగురంగుల గోడలు, పరిశుభ్రమైన ఫ్లోరింగ్, సురక్షితమైన, రక్షణ వాతావరణం బాలికలకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండ బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన వంటి ప్రేరణాత్మక సందేశాలతో కూడిన పెయింటింగ్లు బాలసదనం ల ఆకర్షనీయంగా కనపడుతున్నాయి.బాలసదనంలో నివాసం, పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన విద్య, వినోదకరమైన కార్యక్రమాలు, మొదలైనవి పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు.

### దరఖాస్తు చేసుకోవలసిన విధానం

ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గల, అర్హులైన బాలికల తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా సంబంధిత వ్యక్తులు తక్షణమే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి, బాలసదనంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సందర్శించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి బాలికా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.








# నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

**యువత మత్తుకు బానిస కావద్దు**

**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే**

**పోలీసుల లక్ష్యం**

**చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే**

**చూస్తూ ఊరుకోం**

**పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్**

గోవిందరావుపేట, జూలై 12 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు పస్రా సీఐ రవీందర్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా శనివారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నిపర్ డాగ్ తో బస్టాండు చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నిపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై కమలాకర్ తెలిపారు.



# నేడు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు

### ముందస్తు స్క్రీనింగ్ లో రక్త పరీక్షల నిర్వహణ

### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

### ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా ఉంటా

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నగర జర్నలిస్టుల కోసం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా శనివారం నిర్వహించిన రక్త పరీక్షలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. నేడు సభ్యుల కొరకు నిర్వహించ తలపెట్టిన మెగా హెల్త్ క్యాంప్ కోసం ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సభ్యుల రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ఆధారంగా ఆదివారం నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్యం అందిస్తారన్నారు. ఆదివారం నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంప్ లో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని కోరిన వెంటనే రక్త నమూనాల సేకరణ జరుగుతుందని తెలియజేయగా ప్రెస్ క్లబ్ కు వచ్చి జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు. ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా నిలుస్తానని అన్నారు. ఆదివారం హెల్త్ క్యాంపు లో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో, ఫిజీషియన్ లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు సేవలు అందించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్ లో అందుబాటులో ఉంటాయని సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 124 మంది సభ్యులు రక్త పరీక్షలకు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం,బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, వర్ధెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాధ్, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, సాజీద్, టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హతనే కొలమానంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### రెండు డివిజన్ లబ్ధిదారులకు

### ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: అర్హతనే కొలమానంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రామన్నపేటలోని మణిద్వీప్ ఫంక్షన్ హాల్ లో వరంగల్లు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11 వ, 29 వ డివిజన్ లలోని 39 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇళ్ల మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లని మొదటి





విడతలో కేటాయించామని అర్హతను కొలమానంగా తీసుకుని ఎంపిక ప్రక్రియ చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. వరంగల్ మండల పరిధిలో ఉన్న రెండు డివిజన్లలో అప్లికేషన్ పెట్టుకున్న వారి జాబితాను పారదర్శకంగా ఎంపిక చేశామని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని , 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ , గ్యాస్ సబ్సిడీ,డ్వాక్రా ద్వారా రుణాలు వంటి కుటుంబ అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు సంపత్, లక్ష్మారెడ్డి, ఆలయ డైరెక్టర్ పూర్ణ, డివిజన్ అధ్యక్షులు సంగీత్, క్రాంతి,అస్గర్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల పడిగాపులు

నల్లబెల్లి, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: యూరియా కోసం రైతులు పడికాపులు కాస్తున్నారు. శనివారం నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా పంపిణీ చేస్తారని తెలుసుకున్న వివిధ గ్రామాలలోని రైతులు ఉదయమే పట్టాదారు పాసుబుక్కులు ఆధార్ కార్డులు జిరాక్సులతో కార్యాలయానికి తరలివచ్చారు. కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో రైతులు తరలిరావడంతో కార్యాలయం వద్ద రైతులతో నిండిపోయింది. యూరియా కోసం మహిళా రైతులు కూడా లైన్ లో నిలబడి యూరియా కోసం క్యూ కట్టడంతో క్యూ లైన్ రోడ్డు మీదికి వచ్చింది. చివరకు రైతులు పడికాపులు కాస్తూ యూరియాను తీసుక వెళ్లారు.



# తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం

**రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం**

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య**

వర్ధన్నపేట జూలై 12 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని నరుకుడు వెంకటయ్య, ఎద్దు సత్యం,పోషాల వెంకన్నగౌడ్, కమ్మగోని ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినదన్నారు. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే అని 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన 'జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి' అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే



అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభను విజయవంతం చేయండి

**ఆర్యవైశ్య సంఘం జోనల్ చైర్మన్ గంది సోమన్న**

**స్థానిక ఎన్నికల్లో పోటీచేస్తాం**



జఫర్ గడ్, జూలై 12 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేం ద్రంలోని నిర్వహించే ఆర్యవైశ్య సంఘం మహాసభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం జోనల్ చైర్మన్ గందే సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవై శ్య సామాజిక వర్గం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసేందుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ నేతృత్వంలో ఆదివారం స్టేషన్ ఘన్ పూర్ లోని మా గార్డెన్ లో సమావేశంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనుబంధ విభాగాలు,మహిళా విభాగాలు,మండల శాఖల కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిటిమల్ల కృష్ణమూర్తి ఆర్యవైశ్య సంఘం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ , మండల శాఖ నేతలు అంచూరి యుగందర్ , దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ , బజ్జూరి సుధీర్ . హరి శంకర్ సంతోష్ నాగరాజు గందె మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం



కాటారం, జూలై 12, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీలో కార్యాలయంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కాటారం డివైఆర్ఓ సురేందర్ తోపాటు సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కల పెంపకం తోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో యామనపల్లి డి వై ఆర్ ఓ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ లు చంద్రశేఖర్, అర్చన, రాజేందర్, ఎఫ్ బి ఓ లు అశోక్, సంజీవ్ , జయలక్ష్మి, ఎండి మోయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి షఫిర్ ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపి బిజేపి చీఫ్ మాధవన్ ను కలిసిన కొండేటి



వర్ధన్నపేట జూలై 12 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బిజేపి నూతన ఆధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవన న్ను శనివారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు మార్యదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈయన వెంట మాజీ ఎమ్మెల్యే మురళికృష్ణ, బిజేపి జిల్లా నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, ముత్తిరెడ్డి కేశవరెడ్డిలు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



వర్దన్నపేట జూలై 12 (మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట పట్టణానికి చెందిన బొజ్జ రవీందర్( కేయు ఎస్ఐ) తండ్రి బొజ్జ నారయణ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన దశదిన కర్మకు టిపిసిసి ఉ సాధ్యాక్షుడు నమిడ్ల శ్రీనివాస్ హాజరై మృతిడి చిత్ర, పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు రవినాయక్, ఎండి అప్సర్, జక్కి శ్రీకాంత్, కొండేటి -బాల కృష్ణ, వింది అన్వర్, ఎమ్మార్పిఎస్ నాయకులు ఈరేల్లి క్రిస్టీవాస్, సురేస్, రాజు, నమిండ్ల బాస్కర్, తదితరులు ఉన్నారు. '

## రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం



వర్ధన్నపేట జూలై 12 (మెజర్ న్యూస్ సూర్య) : పేదల అభ్యునతి కోసం నిరంతరం పవి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిండానికి స్వాగతిస్తున్నామని మేదరి రాష్ట్ర సహాయ కార్యదర్శి దీ కొండ ఉపేందర్ అన్నారు. శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో మేదరి సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ బిసి ఏ లో ఉన్న మేదరిలకు జనాభ తక్కువగా ఉందని రాజకీయంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో శేర్ల వీరస్వామి, బొమ్మిడి రవి, తుమ్మల కిషోర్కుమార్, బొమ్మిడి సోమయ్య, సత్యనారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

వర్ధన్నపేట జూలై 12 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన చెంగల సురేష్ కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కిందపడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ , తెలంగాణ గౌడ సంఘూ మండల నాయకులు మూల యాకయ్య గౌడ్ , సట్ల అనిల్ కుమార్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.20 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు సహకారంతో గడ్డం రాజు గౌడ్, మరియు సట్ల అనిల్ కుమార్ గౌడ్ మూల యాకయ్య గౌడ అందజేశారు. ముందుకి వచ్చి సహాయం చేసినందుకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కానా సంస్థని తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు , గ్రామ గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు ముప్పిడి వెంకటయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు చెంగాల శ్రీనివాస్ గౌడ్, బండారు శ్రీనివాస్ గౌడ్, తీగల రాజ్ కుమార్ గౌడ్, చెంగల రాజు, చెంగల రవీందర్ గౌడ్, బైరి కుమార స్వామి గౌడ్, బండారి ప్రశాంత్ గౌడ్, చెంగల వెంకన్న



గౌడ్, చెంగల శ్రీహరి గౌడ్, వల్లన సుధాకర్ గౌడ్ , నాంపల్లి మల్లేశం , రవీందర్, బండారి కుమార్, బండారి సతీష్, బైరు సాంబమూర్తి, ఇల్లంద గ్రామ గౌడ సంఘం నాయకులు పెద్దపుకొని కవి రాజు గౌడ్, రాయపురం కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

### పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

### మూడు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు

### సంగెం మండలం కేంద్రంలోని రైతువేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



సంగెం, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో 17వ డివిజన్, సంగెం మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు15 విడతలుగా సంగెం మండలం లోని 401 మందికి 1కోటి 32 లక్షల 41 వేల 500 రూ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మూడు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల ను తీసుకున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈనెల 14వ తేదీన రేషన్ కార్డులను పంపిణీ చేయబోతున్నామని, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రతి గ్రామానికి ఒక అధికారిని, మండలంలోని భూ విస్తీర్ణం ఆధారంగా సర్వేయర్లను నియమించబోతున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

### అడిగిన వారందరికీ పని కల్పించాలి

### డీఆర్డీఏ పీడి బాలకృష్ణ

### గణపురంలో సామాజిక తనిఖీ



గణపురం రూరల్ జులై 12 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీ సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలని, అలా కాకపోతే చర్యలు తప్పవని డీఆర్డీఏ పీడి బాలకృష్ణ హెచ్చరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పనులపై శనివారం ఎంపీడీవో భాస్కర్ అధ్యకతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో జరిగిన రూ.3 కోట్ల 81లక్షల పనులకు సంబంధించి వారం రోజులుగా తనిఖీ బృందాలు గ్రామాల్లో పరిశీలించి తయారుచేసిన నివేదికలపై జిల్లా విజిలెన్స్ అధికారి రుబీనా, క్వాలిటీ కంట్రోల్ అధికారి థరమ్ సింగ్ తో కలిసి సమీక్ష జరిపారు. జాబ్ కార్డులు ఉన్నవారందరికీ పని కల్పించకపోవడం, మస్టర్ల నమోదులో వ్యత్యాసాలు, మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టకపోవడం, రికార్డులు సక్రమంగా లేకపోవడం వంటి పలు అంశాలు తనిఖీ బృందాలు ప్రజావేదిక ముందుంచాయి. ఈ విషయంపై పీడీ బాలకృష్ణ మాట్లాడుతూ.. జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైతే అదనంగా పనులు గుర్తించి అనుమతులు పొందాలన్నారు. చేసిన పనికి సంబంధించిన కూలీల సమక్షంలో కొలతల నమోదు చేయాలన్నారు. రికార్డులు సక్రమంగా లేకుంటే సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు ఇంటికి వెళ్లాల్సి వస్తుందన్నారు. జరిగిన పనులను చూసి గుర్తించి రికార్డులు నమోదు చేయాలని, అలా కాకుండా రికార్డులు నమోదు అయితే దానికి సంబంధించిన శాఖ అధికారులదే బాధ్యత అన్నారు. ఫీల్ అసిస్టెంట్ల పనితీరు సక్రమంగా లేకపోతే వారిని తొలగించే అధికారం కూడా ఉందన్నారు. ఉపాధి సిబ్బంది పూర్తి బాధ్యతతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ రంజిత్ కుమార్, ఏపీవో రాజు, జిల్లా అంబుడ్స్ మెన్స్ రమేష్, శ్రీనివాస్, ఫీల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని విజ్ఞప్తి

గణపురం జులై 12 మేజర్ న్యూస్ సూర్య:సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని శనివారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా డైరెక్టర్ హెల్త్ రవీంద్ర నాయక్ కు భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్ అందరినీ ఫార్మసిస్టులను ల్యాబ్ టెక్నీషియన్లను రెగ్యులర్ అయిన వారందరినీ సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సకాలంలో జీతాలు ఇవ్వాలని మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు మురళీధర్ రెడ్డి టి సత్యనారాయణ శ్రీదేవి జమాలుద్దీన్ హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు పరమేశ్వర్ గోపి సుధీర్ సతీష్ వేణు ల్యాబ్ టెక్నీషియన్ రజిత లు పాల్గొన్నారు.

# అందరం కలిసే ఉన్నాం

కమలాపూర్ జూలై 12 మేజర్ న్యూస్ సూర్య : ప్రతి కార్యకర్త తో తాను టచ్ లోనే ఉన్నానని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసికట్టు గానే ఉన్నామని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కమలాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ తో ప్రణవ్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం 8,87,500 లక్షల విలువ చేసే 26 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల ను తీసుకువచ్చి పేదల ఇంటి కలను సహకారం చేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి నాసిరకంగా ఇండ్ల నిర్మాణం చేసి ఇండ్లు పంచకుండా రాజకీయం చేసిందని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా వీధి రౌడీలా వ్యవహరిస్తున్నాడని దుమ్మెత్తిపోసారు. కుటుంబం అంతా చేస్తాం అంటే మొసలి కర్చితే ప్రజలు నిన్ను గెలిపించారు అని విమర్శించారు. గెలిచినా ఓడిన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి ఐరన్ లెగ్ లాగా తయారయ్యారని, పని చేయడం మానేసి సోషల్ మీడియాలో రీల్స్ చేయడం పనిగా పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని గల్లీలో దోస్తీ చేస్తున్నారని, త్వరలో కౌశిక్ రెడ్డి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకుంటారని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే కూడా చెక్కుల విషయంలో రాజకీయం చేయడం లేదని గతంలో కూడా చేయలేదని ఒక్క కౌశిక్ రెడ్డి మాత్రమే పేద ప్రజలకు ఇచ్చే

**కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేయిస్తుండ్రు**

**మా నాయకుల మధ్య ఎక్కడ గ్యాప్ లేదు**

**ప్రతి కార్యకర్త తో తాను టచ్ లో ఉన్నా**

**వచ్చే స్థానిక ఎన్నికల పైనే మా ఫోకస్**

**అన్ని స్థానాల్లో గెలిచి తీరుతాం**

**త్వరలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బీజేపీ లో చేరుతారు**

**జోస్యం చెప్పిన ప్రణవ్ బాబు**

చెక్కుల విషయంలో రాజకీయం చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో డేట్లు అయిపోయిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని, చెక్కులు పంచకుండా ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడు అని ప్రశ్నించారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులతో ఇప్పటికే తాను మాట్లాడడం జరిగిందని, వారికి మరల రీవాలిడేషన్ తో చిక్కులు అందజేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందని ప్రతిపక్ష నాయకులు




చిల్లర మల్లర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజా పాలనలో పేద వర్గాలకు సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ధ్వజమెత్తారు. చెక్కుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే తీరు మార్చుకోకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి సమయానికి చెక్కుల పంపిణీ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు ఉన్నాయని అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తల్లో నమ్మకం సన్న గిల్లెలా చేస్తున్నారని,ఇలాంటి చిల్లర పనులను మానుకోవాలని హెచ్చరించారు. కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని అందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని పార్టీ లైన్ దాటి ఎవరు మాట్లాడొద్దని లిడర్లకు సూచించారు. ఎదైనా సమస్య వస్తే పార్టీ ఇంచార్జీ గా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సూచించిన వారి కోసం కష్టపడి పని చేయాలని గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం కల్పించాలి

**రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**

**రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్**

**గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

గణపురం రూరల్ జులై 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం కల్పించాలని ప్రాథమిక, ఆరోగ్య ఉప కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్





రవీందర్ నాయక్ సూచించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల తీరును తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన గణపురం పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అందిస్తున్న వైద్యసేవలపై ఆరాతీశారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం తరుపున అందించే వైద్య సేవలపై ఆరా తీశారు. ల్యాబ్, ఆపరేషన్ గది, గర్భిణుల కోసం ఏర్పాటు చేసిన గది, ఫార్మసీ, వ్యాక్సిన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే జ్వర పీడితుల వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీసిన ఆయన వసతులు, రోగులకు అందిస్తున్న సేవల



గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. హైరిస్క్ ఉన్న కేసులపై సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని, సిబ్బంది, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, పీహెచ్ సి డాక్టర్ అల్లూరి అనూష శ్రావణీ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# చుక్కా రమేష్ ది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే

**సీతక్క అరాచకాలు బయటపడుతున్నాయనే భయంతోనే చుక్కా రమేష్ పైకి పోలీసులను ఉసిగొల్పారు**

**ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**

**రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు సతీష్ రెడ్డి, నాగజ్యోతి, లక్ష్మణరావు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చుక్క రమేష్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

**రమేష్ కుటుంబానికి 50 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**



గోవిందరావుపేట, జూలై 12 (మేజర్ న్యూస్ సూర్య) : ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకే పోలీసులను ఉసిగొల్పి చుక్క రమేష్ బలవన్మరణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైందని, ముమ్మాటికీ చుక్క రమేష్ ది రేవంత్ సర్కార్ చేసిన హత్యనే అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ములుగు జిల్లా చల్వాయిలో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బి ఆర్ ఎస్ నేతల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు ల చేతుల మీదుగా శనివారం చుక్క రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ చుక్క రమేష్ ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు పోలీసులను పంపి వేధించారని అన్నారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు ఆయనపై కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా లంచాలు దండుకునేలా ప్రోత్సహిస్తున్న జిల్లా మంత్రి సీతక్క వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని చుక్క రమేష్ పై సర్కారు కక్ష కట్టిందన్నారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన సీతక్క మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. ఇలా ములుగులో జరుగుతున్న దారుణాలు బయట పడుతుండడంతో సీతక్క తన అధికార బలాన్ని ఉపయోగించి చుక్కా రమేష్ ప్రాణాలు తీసుకునేలా చేసిందని ఆరోపించారు. ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు పెచ్చు మీరిపోతున్నాయని ఆరోపించారు. పేదల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని, లేకపోతే ఇల్లు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని, పట్టాలు ఇచ్చిన తర్వాత కూడా రద్దు చేయిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, 50 వేల నుండి లక్ష రూపాయలు లంచం ఇచ్చే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై, పేద ప్రజలపై రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కారు పోలీసులను, కాంగ్రెస్ గూండాలను ఉసిగొలుపుతోందని ఫైర్ అయ్యారు. చుక్కా రమేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల వేధింపులతో రమేష్ మరణించారు. కాబట్టి ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో దోపిడీ, అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేసి వారి జేబులు గుల్ల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా ప్రభుత్వ అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశారో ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి బయటకు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇందిరమ్మ కమిటీల పేరుతో తెరలేపిన దోపిడీ రాజ్యానికి ముగింపు పలకకపోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన తాము నిలిచి లంచగొండి కాంగ్రెస్ ను కోర్టు మెట్లు ఎక్కించే వరకు ఊరుకోబోమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సర్కారు పోలీసులను పంపినంత మాత్రాన పేదలు గానీ, బీఆర్ఎస్ కార్యకర్తలు గానీ అధైర్య పడవద్దని, ఆందోళన గురి కావద్దని, వెంటనే బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ను సంప్రదిస్తే వారు తక్షణ న్యాయ సహాయం అందిస్తారని సూచించారు. పేదల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ పనిచేస్తుందని అన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కాంగ్రెస్ నాయకులు, కేసులు ఫైల్ చేసి వేధింపులకు గురి చేస్తున్న పోలీసులకు న్యాయస్థానాల్లో కచ్చితంగా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఇప్పటికే అనేక కేసుల్లో సర్కారుకు హైకోర్టు మొట్టి కాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు, ములుగు జిల్లా నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల పోరాట ఫలితమే రిజర్వేషన్ పై రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు**



హనుమకొండ, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రవ్యాప్తంగా బీసీలు చేసిన పోరాటాల ఫలితమే స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు జరిపేందుకు పంచాయతీ రాజ్ చట్టం 2018 కి సవరణ చేస్తూ త్వరలోనే ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం హర్షణీయమన్నారు. ఈ విషయమై ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు..బీసీ రిజర్వేషన్స్ పై రాష్ట్రశాసనసభలో బిల్లులు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించి అనేక నెలలు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బీసీలను అవమానపరచడమేనన్నారు. దీనితో బీసీల ఎడల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు పార్లమెంటు సమావేశాల్లో బిల్లులను ఆమోదింపజేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.లేనిచో బీసీలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రంలోబీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు జరిపే విషయంలో ఎలాంటి ఇబ్బందులులెదురైనా వాటన్నింటిని ఎదుర్కొనేందుకు మరియు ఇతర డిమాండ్స్ సాధనకు బీసీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు ఆ ప్రకటనలోవిజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని






హనుమకొండ, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శనివారం 49 వ డివిజన్ ప్రకాష్ రెడ్డి పేటలో రూ.99.70 లతో సైడ్ డ్రైనేజీ మరియు అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత కాలంలో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు కాలువల రాజా మల్లారెడ్డి , కాలనీ పెద్దలు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయం



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల జూలై 12 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ మార్గంలో మంత్రివర్గ నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాల కు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు , అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని, పంచాయతీరాజ్ చట్టం 2018 ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్ వర్తింప చేస్తారని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కట్టుబడి రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదయోగ్యం తెలిపే విధంగా కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి కి యావత్ బిసి ప్రజలందరూ ఎల్లవేళలా కృతజ్ఞులై ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బీసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాల కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



వర్ధన్నపేట జూలై 12 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లోని 3వార్డు డివిజన్ కి చెందినటువంటి కొండేటి వినోద ఇటీవల అనారోగ్య కారణాలవలన మరణించగ వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారికీ ఆర్థిక సహాయంగా జై భీమ్ యూత్ గ్రూప్ తరుపున 50కేజీ ల బియ్యం , 5కేజీల వంట నూనె అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జై భీమ్ యూత్ సభ్యులు చీటూరి రాజు.తుమ్మల విక్రమ్ కొండేటి అజయ్. సందీప్. వెంకటేష్.తుమ్మల రవిరాజా. తుమ్మల చైతన్య.కొండేటి అనిల్.కొండేటి పవన్. శివ.ఐత సిద్దు.బర్ల రాజు. తుమ్మల శోభన్. కొండేటి గణేష్.తుమ్మల సాయి. వేణు. శరత్.తదితరులు పాల్గొన్నారు..

## అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా

వర్ధన్నపేట జూలై 12 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు బిసి రిజర్వేషన్లు గుర్తుకు రాలేదా అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు లర్ల సహదేవ్ శనివారం ఒక ప్రకటన దుయ్యాబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘన చరిత్ర వారికి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాల వరకు అమలు చేస్తు ముందుకు సాగుతున్నరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరుతుండడంతో తమకు భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని భావించి అసత్యా ఆరోపనలు చేస్తున్న ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తించాలని ఈ కపట నాటకాలు తెలంగాణ ప్రజలకు బాగ తెలుసన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రాయపర్తి,జులై 12(మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ క్లస్టర్,గ్రామ కో ఆర్డినేటర్ లతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ సమావేశంలో తొర్రూరు బ్లాక్ అద్యక్షులు జాటోత్ హామ్యా నాయక్,మండల కో ఆర్డినేటర్లు పెద్దగాని సోమయ్య,జినుగు సురేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాచర్ల ప్రభాకర్,ఆకుల సురేందర్ రావు,పెండ్లి మహేందర్ రెడ్డి,భూక్యా సమ్మయ్య,మచ్చ నిలయ్య,చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,కుందూరు గోపాల్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్,చేవ్వ కాశినాదం తదితరులు పాల్గొన్నారు.

# ఆ ట్రాన్స్ కో అధికారికి అడ్డేది...?



## ఇన్చార్జి పాలనతో ఆయన చెప్పిందే వేదం

కాటారం, జూలై 12, మేజర్ సూర్య న్యూస్: ప్రజల కష్టార్జితంతో నెల నెల జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులలో కొందరు ఇంకా చాలు అన్నట్లు లంచాల కోసం ప్రజలను జలగల పీడిస్తున్నారు. ఎవరికి చెప్పుకోలేక పనుల కోసం నెలలు, నెలలు తిరగలేక లక్షల రూపాయలు అధికారులకు లంచాల రూపంలో చెల్లించి పనులు చేయించుకుంటున్నారు. దీంతో ఆ ట్రాన్స్కోధికారికి అడ్డేది లేదని తెలుస్తుంది.ఆ కార్యాలయాల్లో అధికారులతో పనులు చేయించుకోవాలంటే పనిని బట్టి లంచం ధర నిర్ణయించబడి ఉంటుందంటే కార్యాలయంలో ఉండే కొందరు అధికారులు అవినీతి ఏ స్థాయికి కురుకపోయారో అర్థం చేసుకోవచ్చు. కాటారం మండలంలో ట్రాన్స్ కో కార్యాలయంలో ట్రాన్స్ఫారాలు, కరెంటు లైన్ లో అవినీతిలో ఎవరి వాటా ఎంతో అర్థం కావడం లేదని మండల రైతులు పేర్కొంటున్నారు. కాటారం మండలం లోని ట్రాన్స్కో కార్యాలయంలో ఇన్చార్జి పాలనలో కొనసాగుతున్న ఆ కార్యాలయానికి వినియోగదారులు, రైతులు రావాలంటే జంకుతున్నారు. ఆ కార్యాలయంలోనీ అధికారులు బదిలీపై వెళ్లడం, ఆ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి అవినీతికి అలవాటు పడటం వారిపై సరైన పర్యవేక్షణ లేకనే అని చెప్పవచ్చు. ఆ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై ఉన్నతాధికారులు దృష్టిచారిస్తే అనేక అవినీతి బయటికి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తుంది.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం




**బీసీ రిజర్వేషన్లను ఎవరుఅడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు**

**క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల పోరాట విజయమే**

**బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్**

హసన్పర్తి, జులై 12, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. క్యాబినెట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని, గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామన్నారు. తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని వేణుగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆటకేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34 శాతం అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని, రోడ్లపైకి రావలసి వస్తుందని, రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పంజల మధు, తెల్ల కిషోర్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు మాదం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా జిల్లా నాయకురాలు, తెల్ల సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కి నిధులు మంజూరు



**నిధుల మంజూరు కి కృషిచేసిన మంత్రి పొన్నం, మంత్రి తుమ్మల, ప్రణవ్ బాబులకు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ పాలక వర్గం**

కమలాపూర్ జూలై 12 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ అనేక సమస్యలతో సతమతమవుతోంది. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పడినప్పటి నుండి చైర్మన్ ఛాంబర్, మీటింగ్ హాల్ లేకపోవడంతో సిబ్బందికి నిర్మించిన కార్యాలయంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మార్కెట్ యార్డ్ లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి దృష్టికి తీసుకెళ్ళారు. తప్పకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పిన విధంగానే మంత్రులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు 79.50 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తెలిపారు. మార్కెట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కొంత భాగం వర్షం వరదల కారణంగా కూలిపోవడం జరిగిందని, అరకొరా వసతులతో నడుస్తున్న మార్కెట్ యార్డ్ కు నిధుల మంజూరు కోసం కృషిచేసిన ప్రణవ్ బాబుకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

2024 లో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నుండి విడిపోయి స్వతంత్ర మార్కెట్ యార్డ్ గా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, నిగ్గుల లింగయ్య, గట్టు శ్రీధర్, ఆకినపల్లి బిక్షపతి, ఓర్సు తిరుపతి, కెత్తే విజేందర్, జనగాని శివకృష్ణ, యాకూబ్ పాషా, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం

రాయపర్తి,జులై 12(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఏకే తండ గ్రామానికి చెందిన హలవత్ సూర్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ సంకీర్తన హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఖిఖ్కు ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఆశరఫ్ చందు సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్,మాజీ సర్పంచ్ మూడు రవీందర్,మాలోత్ వసుందర్,మాజీ ఉప స.ర్పంచ్ మునావత్ రవి, హలవత్ రమేష్, హలవత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

### రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా

### జంగా'కు ఘన సన్మానం

### తరలివచ్చిన క్రీడా సంఘాలు, అభిమానులు



హనుమకొండ, జూలై 12, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి, కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి, ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావులను సన్మానించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ల తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు తెలిపారు. సబ్ జూనియర్ నేషనల్ లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు. ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో ఎమ్మెల్యే కడియం సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు . ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికీ విశేషంగా కృషి చేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతో పాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. సమర్థుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిథులు సన్మానించారు. ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు,క్రీడా అభిమానులు,జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్ర తినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది. జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు, ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.





## నేడు ములుగులో విద్యుత్ అంతరాయం

ములుగు టౌన్, జులై 12, (మేజర్ న్యూస్) : విద్యుత్ మరమ్మతులలో భాగంగా ములుగు పట్టణంలోని 11కేవి ములుగు 1 ఫీడర్ పరిధిలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని వి ద్యుత్ అధికారులు తెలి పారు. శ్రీనివాస కాలనీ, ప్రగతి కాలనీ, ఆదర్శ నగర్ కాలనీ, లారీ ఆఫీసు, గట్టంపల్లి, కొత్త కలెక్టర్ ఆఫీసు, పత్తి మిల్లులు, వీవర్స్ కాలనీ, క్యాంప్ ఆఫీస్, బెస్త వాడ, సఫాయి వాడ, బండారుపల్లి రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉండనుంది. అదేవిధంగా మాధవ రావుపల్లి గురుకులం, జీవంత రావుపల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్న ట్లు తెలిపారు.

## వ్యాన్ బోల్తా నలుగురికి గాయాలు ఒక్కరి పరిస్థితి విషమం

వర్ధన్నపేట జూలై 012 (మేజర్ న్యూస్ సూర్య) : టైరు పంచార్ కావడంతో సిమెంట్ లోడుతో వెలుతున్న అశోక్ లేలాండ్ వ్యాన్ బోల్తాపడి నలుగురికి గాయలపాలైన సంఘటనలో ఒక్కరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం వరంగల్ నుండి నల్లబెల్లి గ్రామానికి సిమెంట్ లోడుతో వెలుతున్న వాహనం ఉప్పరపెల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఇల్లంద గ్రామానికి చెందిన నలుగురు హామలీలను తీసుకొని వాహనం వెనుక సిమెంట్ బస్తాలపై కూర్చోబెట్టి తీసుకెలుతున్నాడు. ఈ తరుణంలో వాహనం లోడు ఎక్కువ కావడానికి తోడు టైరు పంచరు కావడంతో వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బస్తాలపై కూర్చున్న హామలిలపై సిమెంట్ బస్తాలు పడడంతో నలుగురిలో వెల్పుల అశోక్ పరిస్థితి విషమంగా ఉండటంతో హన్మకొండలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. గాయాలు అయిన వారిలో అయిలయ్య, కుమార్ ఉండగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ నుండి చేడుపాక వెంకట్ సస్పెండ్

రాయపర్తి,జులై 12(మేజర్ న్యూస్ సూర్య):పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మండలంలోని శివరామపు రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చెడుపాక వెంకట్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల రాజీ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడు తుండగా, క్రమశిక్షణ చర్యలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రా థమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# పాల్కురికి సోమనాథుడు స్మృతి వనం అభివృద్ధికి తక్షణ చర్యలు



పాలకుర్తి జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న ఆదికవి పాల్కురికి సోమనాథుడు స్మృతి వనం పూర్తిగా నిర్లక్ష్యం చెంది అధ్వానంగా మారిందని, దీన్ని వెంటనే అభివృద్ధి చేసి ప్రభుత్వ వినియోగంలోకి తీసుకురావాలని బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం బీజేపీ నాయకుల బృందం స్మృతి వనాన్ని సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మరియు మారంరవికుమార్ మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 80 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ స్మృతి వనం ఆదికవి పాల్కురికి సోమనాథుడి పేరిట ఒక గర్వకారణంగా ఉండాలి. కానీ, ప్రారంభించిన తరువాత దాని పై ఎటువంటి పరిరక్షణా చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ప్రదేశం అసాంఘిక కార్యకలాపాలకు, పశువుల సంచారానికి కేంద్రంగా మారింది. ఇది అత్యంత బాధాకరం. అని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు స్మృతి వనాన్ని సందర్శించే సమయంలో అక్కడ కనిపించే మందు సీసాలు, శ్రీ డబ్బాలు,పగిలిన ప్లాస్టిక్ కప్పులు, పేడను చూసి తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఇది ఆదికవి గౌరవానికి తూట్లు పొడిచే పరిస్థితి అని అన్నారు.పాల్కురికి సోమనాథుడు లాంటి మహాకవి గుర్తింపును సద్వినియోగం చేసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం విచారకరం. వెంటనే జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి ఈ ప్రాంతాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలి, అని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, మచ్చ సునీల్, కేరళ కర్ణాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




### సంఘం ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపినతెలంగాణ గౌడ సంఘం నాయకులు

పాలకుర్తి జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామానికి చెందిన బాలగని కుమార్ గౌడ్ తన కుల వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కింద పడడం జరిగింది.అతనికి నడుము భాగం రెండు కాళ్ళు మడమలు విరగడం జరిగింది. వారు పేదరికంలో ఉన్నారని తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ మరియు గౌడ సంఘాల నాయకుల ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.10 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. ఆ సంఘంప్రతినిదులు నాతి గణేష్ ,బాల్నే రామచంద్రుడు ల సహకారంతో గడ్డం రాజు గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం ముందుకి వచ్చి సహాయం చేసినందుకు వారికీ తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు మరియు గ్రామ గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విసునూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బాలగాని సత్తయ్య బాల గాని యాకన్న గౌడ్ కేజీ కేసు రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్ జిల్లా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్ గూడ దామోదర్ కమ్మగాని సుక్క పరమేశ్వర్ గిరగాని సమ్మయా, మాటూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నాగేష్ కు పితృవియోగం కాశబోయిన యాదయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సర్పంచ్ కాశబోయిన నాగేష్, కోటేష్ ల తండ్రి కాశబోయిన యాదయ్య శుక్రవారం అనారోగ్యంతో వారి స్వగృహంలో కన్నుమూశారు. శనివారం యాదయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పిఏసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నరసింహులు బీఆర్ఎస్ కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ మాజీ ఎంపిటిసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు వంగ అర్జున్ సులుగూరి మహేష్ కత్తుల సుధాకర్ ఉడుత రాజ్ కుమార్ పాముకుంట్ల శ్రీనివాస్ జిట్ట కొమురయ్య మునగాల లక్ష్మీనారాయణ దోంతిక మహేష్ పంతం సోమయ్య కాశబోయిన మల్లేష్ ఉత్తేపు సాయిలు భాషిపాక అంజయ్య కోల యాదయ్య భాషిపాక రాములు పడమటింటి చిన్న బిక్షపతి కాశబోయిన శ్రీను కాశబోయిన నగేష్ మేడబోయిన బిక్షపతి నరసయ్య రేషపల్లి కృష్ణమూర్తి పైండ్ల అంజయ్య ఖమ్మంపాటి అశోక్ అనిల్ పైన్ల బాలనర్సు వంగూరి వెంకన్న మాసంపెల్లి మల్లాజీ పెద్ది సత్యనారాయణ దరగాని రాములు ఎలుకపెల్లి ఐలయ్య దరగాని కృష్ణ పడమటింటి బాల్ నర్స్ పడకండి శ్రీకాంత్ మహేష్ బిఆర్ఎస్ గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కొమ్మినేని రవీందర్ జన్మదిన వేడుకలు



దంతాలపల్లి,జూలై 12 ( సూర్య న్యూస్):కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు,దాట్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ జన్మదిన వేడుకలను ఆయన స్వగృహంలో అభిమానులు,పార్టీ నాయకులు,కొమ్మినేని యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,స్వీట్లను పంపిణీ చేశారు.కొమ్మినేని రవీందర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,మార్త శ్రీనివాస్,చిత్తలూరి వెంకటేశ్వర్లు,పొడిశెట్టి భాస్కర్, అభిమానులు,గ్రామ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి..



కేసముద్రం, జూలై 12: జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల కింద పడి, తీవ్ర గాయాలై శస్త్ర చికిత్స చేసుకొని హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి శనివారం పల్ల రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం
### -టౌన్ ఇన్స్‌పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



మహబూబాబాద్ టౌన్, జూలై 12, మేజర్ న్యూస్(సూర్య): ప్రతీ రోజు వ్యాయామం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని మహబూబాబాద్ టౌన్ ఇన్స్‌పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తమ సిబ్బందితో ఆచరణలో చూపించారు. శనివారం ఉదయం టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎన్ టి ఆర్ స్టేడియం వరకు, తిరిగి ఎన్ టి ఆర్ స్టేడియం నుండి పోలీస్ స్టేషన్ వరకు సుమారుగా 5 కిలోమీటర్లు రన్నింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 24/7 ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉండే ప్రతి పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతగానో ఉపయోగ పడుతుందని, శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తద్వారా ఉద్యోగంలో చక్కటి ఫలితాలు సాధించవచ్చునని, ప్రతీ ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కామ్రేడ్ వడ్లకొండ చిన్న అంజయ్య సంస్మరణ సభ

దేవరుప్పుల జులై 12 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ వడ్లకొండ చిన్న అంజయ్య సంస్మరణ సభ నేడు సిపిఎం నీర్మాల



గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సంస్మరణ సభ బ్యానర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ ప్రధాన వక్తలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు ప్రసంగిస్తారని చెప్పారు. కామ్రేడ్ వడ్లకొండ చిన్న అంజయ్యకు రాజకీయాలకు అతీతంగా అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రముఖులు ప్రజాస్వామికవాదులు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు హాజరై నివాళులర్పించి సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు

# నిరుపేద కుటుంబానికి ఇల్లు ఇవ్వాల్సిందే..!

### -లేదంటే బిజెపి తరుపున ఆందోళన చేపడుతాం
### -అర్హులైన పేదల పక్షాన బిజెపి అండగా ఉంటుంది
### -పాలకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్




పాలకుర్తి జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన బారిగెల రేణుక –పోతన దంపతులు గతంలో 'ప్రజాపాలన' కార్యక్రమం కింద ఇందిరమ్మ ఇల్లు పథకానికి అర్హులుగా గుర్తించబడి, స్వయంగా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి వారి పరిస్థితిని పరిశీలించి అధికారికంగా ఎంపీడీవో కి అర్హత పత్రాన్ని అందించాలని ఆదేశించారు. ఇది ప్రభుత్వ స్థాయిలో జరిగిన స్పష్టమైన నిర్ణయమని వారికి ఇల్లు మంజూరు చేయాల్సిందేనని బిజెపి పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఇద్దరు ఆడపిల్లలతో కలిసి ఇల్లు కోసం ధర్నా చేపట్టిన అర్హులైన నిరుపేద కుటుంబానికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కొంతమంది స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చట్ట విరుద్ధంగా, అత్యుత్సాహంతో, రాజకీయ కక్షతో ప్రవర్తించి వారి పేర్లను జాబితాలో నుండి తొలగించడం అత్యంత నిరాశాజనకమైన వ్యవహారమని ఇది ప్రభుత్వ పథకాలపై, సామాన్యుల జీవితాలపై రాజకీయ కుట్రగా మిగిలిపోతోందని ఎద్దేవా చేశారు. అర్హత కలిగిన నిరుపేదలను ఇలా మోసపుచేసే ప్రయత్నాలు చేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధం. తక్షణమే ఈ కుట్ర వెనుక ఉన్న వ్యక్తులపై విచారణ జరిపి, తగిన విధంగా శిక్షలు విధించాలి. అదే సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించి ఇల్లు నిర్మాణంలో ఆర్థికంగా, పరిపాలనాపరంగా తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ సామాన్యుల హక్కుల కోసం బిజెపి అండగా ఉంటుందని పార్టీ పక్షాన న్యాయపోరాటం తప్పదని స్పష్టం చేశారు.

# జీఓ 317 బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి..





### వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలి..
### పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి...
### తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు...

కేసముద్రం, జూలై 12: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మానుకోట జిల్లా ఉపాధ్యాయుల అభ్యాస వర్గ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడి బోయిన గోపికృష్ణ ల ఆధ్వర్యం లో శనివారం కేసముద్రం మున్సిపాల్ కేంద్రంలోని వీసీబీ కన్వెన్షన్ హాల్ నందు సంఘ సభ్యులతో నిర్వహించారు. నాలుగు కాలాంకాలుగా విభజింప బడిన ఈ వర్గలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు ప్రసంగించారు. కార్యకర్త సంఘ సిద్ధాంతం అంశంపై ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాస్ ప్రసంగించారు. సర్వీస్ రూల్స్ అంశంపై విశ్రాంత ఉపాధ్యాయులు రావుల యాదగిరి ప్రసంగించారు. తపస్ చరిత్ర గురించి రాగి సోమనసయ్య చారి వివరించారు. ఈ సందర్భంగా హాజరైన తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంత రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులకు సత్వరమే నిధులు విడుదల చేయాలని, వెంటనే పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకపల్లి పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనరసయ్య చారి, వోమ సంతోష్, నరహరి, తిరువేంకటాచార్యులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జిల్లా వాణిదేవి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు కత్తి శ్రీశైలం, సామల రమేష్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొ న్నారు. ఇంకా ఈ కార్యక్రమ ప్రారంభ, ముగింపు సమావేశాలకు అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు,ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్, వోలం గోవర్ధన గిరి,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీలో 30 పడకల ఏర్పాటుపై ఆరోగ్య శాఖ మంత్రి కోరిన ఎమ్మెల్యే మురళి నాయక్

## ఎమ్మెల్యే ఎంపీ మండలఅభివృద్ధి పనులసహకారం పై హర్షించిన డయాలసిస్ పేషెంట్ చంద్రమౌళి.....



నెల్లికుదురుజూలై12మేజర్ న్యూస్(సూర్య) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఏర్పాటుపై రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహనుమహబూబాబాద్ శాసనసభ్యులు మురళినాయక్ కోరడంతో డయాలసిస్ పేషంట్ చంద్రమౌళిహర్షం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలో చంద్రమౌళి,నరేష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకొనిస్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్లో 30 పడకల ఆసుపత్రిగాఆపరేట్ చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆరోగ్య శాఖ మంత్రికి ప్రతిపత్రంతో కోరారని అన్నారు.మండలంలోనివివిధ గ్రామాలలో నుండిచాలామంది దయాల్సిస్ రోగులుఉన్నారని, డయాలసిస్ చేయించుకునేక్రమంలోదూరప్రాంతాల కు వెళ్లిరావడానికి సరైన సదుపాయాలు ఆర్థిక పరిస్థితి బాగోలేక అప్పుల పాలు కావడం జరుగుతుందని,రోగుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెన్షన్ల పెంపుకై నేడు నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయండి...



కేసముద్రం, జూలై 12: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం వృద్ధులు,వితంతువులు, వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పిఎస్ గ్రామ నాయకుడు సౌరపు సూర్య అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి జల్లే అనిల్ పాల్గొని మాట్లాడుతూ..నేడు ఆదివారం మహబూబా బాద్ బాలాజీ గార్డెన్స్, శనగపురం రోడ్డు నందు జరిగే చేయుత పెన్షన్ల పెంపుకై సభకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, పెన్షన్ దారులు అందరూ సభకు హాజరై విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లోమునిగ రత్నం, చెలకలపెల్లి యాకయ్య, బోడసు రాములు, చీకటి సుజాత, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జల్లే జాన్సన్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి.

## -ఎస్ఐ తిరుపతి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 12.బయ్యారం మండలం మిర్యాలపెంట గ్రామ పరిధిలోని సాంబ తండకు చెందిన గుగులోత్ విజయ్ అనే వ్యక్తి కొద్ది సంవత్సరాలుగా తీవ్ర తల నొప్పితో బాధపడుతున్నప్పుడు పిట్స్ వస్తుండేవి,ఈ పిట్స్ వ్యాధి తగ్గట్లేదని విజయ్ మనస్థాపం చెంది గురువారం పురుగుల మందు తాగాడు.విజయ్ నీ మహబూబాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎం వరంగల్ హాస్పిటల్ కి తరలించారు.మరల తిరిగి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు మృతుని అక్క బానోత్ దీప ఫిర్యాదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ ని కలిసిన తరుణ్ నాయక్...



కేసముద్రం, జూలై 12: బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారం లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేయడం జరుగుతోందని,ఈ దిశగా కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ ను శనివారం మహబూబాబాద్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మార్గదర్శకాలతో కష్టపడి పని చేసి మళ్లీ కెసిఆర్ ను ముఖ్య మంత్రిగా చూడడమే మన లక్ష్యం కావాలని సూచించారు.పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే యువతకు ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిత్యం పనిచేసే యువతకు అవకాశం కల్పించి గెలిపించాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని కోరినట్లు తెలిపారు.

# ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయండి



## కరపత్రాన్ని ఆవిష్కరించిన బోయిని సదన్

భీమదేవరపల్లి, జూలై 12(మేజర్ న్యూస్ సూర్య):ఎస్సీ, ఎస్టీ, బీసీ రాజ్యాధికార సాధన కోసం ఈనెల 20న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించే రాజ్యాధికార ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని హుస్నాబాద్ నియోజవర్గ నాయకులు బోయిని సదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో శనివారం మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ప్రజలే ఎక్కువమంది ఉన్నారని, వారికి కనీస అవసరాలు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. రాజ్యాధికార స్థాపనకై నిర్వహించే ధర్మ యుద్ధ మహాసభకు డా. విశారాదన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజలు సభకు భారీగా తరలిరావాలని అన్నారు. ఇందులో నాయకులు మంద రాజు, ఎల్లన్న, అంజిబాబు, మాడుగుల బాబు, మాడుగుల భరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ శాసనసభ్యులు పల్లా ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్

జనగామ జిల్లా ప్రతినిధి. జులై 12 (సూర్య) జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మోహినాబాద్ ఫామ్ హౌస్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుస రమేష్ యాదవ్ పరామర్శించడం జరిగింది, పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోలుకుంటానని ఆగస్టు 15న నియోజకవర్గంలో అడుగు పెడతానని జనగామ అభివృద్ధికి ఎప్పుడు తోడ్పడుతానని ఇప్పుడు నా ప్రజల బాగవులే నాకు ముఖ్యమని అన్నారు జులై 7న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ విజయవంతంగా చేశారని నేను ఆరోగ్యంగా ఉంటే టీజేయు మాకు ఆహ్వానం పంపించినందుకు అంత మంచి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల మధ్యలో గడిపే వాడనని జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టు సమస్యలే కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు, మీ జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎప్పుడు నేను తోడ్పడుతూ నా సహాయ సహకారాలు అందిస్తా అన్నారు

